ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126

Regd. H. 309

ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరాశాస్త్రి

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1971 ఏప్రిల్ 1 నుంచి
బ్యాజువల్ 249 సెం.మీ వరకు సెం.మీ. రు 4-00
కంట్రాక్టు 250 సెం.మీ 12 నెలలకు 3-00
కంపెనీ. లిండరు కోట్సనోటీసులు „ 5-00
కంపెనీ అర్ధక్షోవన్యాసాలు సెం.మీ. రు. 4-00
ప్యానల్స్; బ్యాజువల్ రు. 30/-
కంట్రాక్టు 120 ప్యానల్స్ - 12 నెలలు రు. 25/-
(నగదార్థి 10% అదనం)
వివరాలకు:- అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం.ప్ర.)

ఎండ్రి మిగ్ లైలు ధరించుటకు
బనారసి, జరి, బనారసి సిల్క్
మరియు బనారసి సూలు
చీరెలు
బనారసి దార్లర్లకు
మార్కెట్ చారీ షో రూమ్
హుమాయిన్‌నగర్ ఎంట్రెన్స్ నుంచి ప్రక్కన
హైదరాబాద్-ఫోన్: 57018
(Khan & Sons)

సంపుటి 12 : సంచిక 143 * సికింద్రాబాద్ 24—2—1972 గురువారం * 6 పేజీలు : 16 పైసలు
(Inclusive of Excise Duty)

సచివాలయంవద్ద ప్రభుత్వ ఉద్యోగులు, అధ్యాపకుల ధర్నా ప్రారంభం

కోర్కెల సత్వర పరిష్కారానికై సిబ్బంది ఆందోళన

జిల్లాలలోకూడా కలెక్టర్ కార్యాలయాల ఎదుట బైఠాయింపు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 23

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, కళాశాల అధ్యాపకులు ప్రాథమిక ఉపాధ్యాయులు తమ కోర్కెల సత్వర పరిష్కారాన్ని కోరుతూ నేడు సెక్రటేరియట్ ఎదుట ధర్నా ప్రారంభించారు.

రాష్ట్ర ప్రభుత్వ సిబ్బంది సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి సభ్యులు 250 మంది నేడు సచివాలయంవద్ద ధర్నా జరిపారు.

కేంద్ర సిబ్బందితో సమానంగా కరువు భత్యం, ఇంటి అద్దె అలవెన్స్ వంటి బాకాయిలు అపరిష్కృతంగా ఉండిపోయినవి కోర్కెలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావటానికై భారీ ధర్నా జరిపారు.

ధర్నా జరుపుతున్న ఉద్యోగులు సమస్యలు చేశారు వారి కోర్కెలను బలపరుచుతూ సోషలిస్టు నాయకుడు శ్రీ బి. దేవిశాల్ ప్రభృతులు ప్రసంగించారు.

తమ కోర్కెలు న్యాయమైనవని ప్రభుత్వాన్ని ఒప్పించడంలో ధర్నా, ప్రదర్శన విశాలమైన పద్ధతిలో ఆందోళనను అధ్యయనం చేసి వివరాలు పరిశీలించ లేమని సంయుక్త కార్యాచరణ సమితి ప్రతినిధి తెలిపారు.

సమైక్య పోరాటానికై కార్యాచరణ సమితి ఇచ్చే పిలుపును అమలు జరుపుతామని ఆంధ్రప్రదేశ్ ఎన్.జి.వోల సంఘం అధ్యక్షుడు శ్రీ బి. బి రామకృష్ణారావు ప్రకటించారు.

ప్రభుత్వ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులు. ఎయిడెడ్ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులు కూడా నేడు తమ సమస్యల్ని ప్రభుత్వ దృష్టికి తీసుకురావటం కోసం ఈ ఉదయం నుండి సెక్రెటరీయట్ ఎదుట ధర్నా ప్రారంభించారు కళాశాల అధ్యాపకుల సంఘం సమన్వయ సమితి ఆధ్వర్యాన అధ్యాపకుల ధర్నా జరిగింది

తెలంగాణా ఎయిడెడ్-ప్రైవేట్ స్కూల్ టీచర్స్ గిల్డ్, ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల సమాఖ్య నాయకులు కూడా పాల్గొన్నారు. ప్రాథమికోపాధ్యాయుల సమస్యల కార్యకర్తలు 21 వ తేదీన పాఠశాల బంద్ సత్యాగ్రహదీక్షలను విరమించి ఈ వేళ ధర్నాలో పాల్గొన్నారు

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు కె. రామలు సెక్రటేరియట్ వద్దకువెళ్ళి ధర్నా చేస్తున్న కళాశాల అధ్యాపకులను కలుసుకున్నారు అధ్యాపకుల కోర్కెలు న్యాయమైనవనీ ప్రభుత్వానికి ఈ విషయాన్ని తెలియజేస్తామనీ ఆయన అన్నారు

శ్రీయుతులు జె. మల్లారెడ్డి, కె. కోటేశ్వరరావు, లింగయ్య పాల్గొన్నారు ఎన్. రామకృష్ణయ్య ప్రభృతులుకూడా అధ్యాపకులను కలుసుకున్నారు

విధానపరిషత్ సభ్యులు శ్రీ ముత్తారెడ్డి, శ్రీ జి. వి. కృష్ణారావు, ఉపాధ్యాయ సంయుక్త సంఘనాయకులు అంజిరెడ్డి, పంచ కిరాయి అలవెన్సు ను నిరాకరించటం ప్రభుత్వం వారిపట్ల వివక్షణాపూర్వకమైన వైఖరిని అనుసరిస్తున్నదని విమర్శించారు

అధ్యాపకుల కోర్కెల్ని వెంటనే ఆమోదించవలసిందిగా ప్రభుత్వానికి రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నగరశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. గోపాల్ విజ్ఞప్తి చేశారు

ప్రభుత్వ ఉద్యోగుల కోర్కెలను బలపరుస్తూ శ్రీ ఎన్. రాములు ఒక ప్రకటన చేశారు

ఉద్యోగులు, అధ్యాపకులు, ప్రాథమికోపాధ్యాయులు మొత్తం 600 మంది నేడు సెక్రటేరియట్ ఎదుట ధర్నాలో పాల్గొన్నారు

కాకినాడ, కర్నూలు, నెల్లూరు మొదలైన పట్టణాలనుండికూడా కలెక్టర్ కార్యాలయాలవద్ద పట్టణోద్యోగులు ధర్నాచేసినట్లు వార్తలువచ్చాయి

అధ్యాపకుల అభ్యర్థన

నగరంలోని ప్రభుత్వ ఎయిడెడ్ కళాశాల ఉపాధ్యాయులు కళాశాలఉపాధ్యాయ సంఘాల సమన్వయ సమితి పిలుపు నందుకొని నిన్న "నిరసన దినం"గా పాటించారు ఆర్. గ వి ఆర్ ఆర్. మహిళా కళాశాల మధ్య సభ జరిపారు.

మిగతా ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా కరువు భత్యం ఇంటి అద్దె అలవెన్సులు తమకు కూడా లభింప చేయాలనే ఈ కోర్కెను ప్రభుత్వం మన్నించని పక్షంలో ఈ నెల 24 న తీవ్ర చర్యలు ప్రారంభించటం తప్పనిసరి అవుతుందని వారా సమావేశంలో ఒక తీర్మానాన్ని ఆమోదించారు.

వివిధ కళాశాలల ఉపాధ్యాయ సంఘాల కార్యవర్గ సభ్యులు ఈ సమావేశంలో ఉపన్యసించారు.

అస్సామ్ రాష్ట్ర ప్రభుత్వ సిబ్బందికి తాత్కాలిక సహాయం

షిల్లాంగ్, ఫిబ్రవరి 23 (ఏ.టి.ఐ)

అస్సామ్ ప్రభుత్వం రాష్ట్రోద్యోగులకు నెలకు 10 నుండి 21 రూపాయల వరకు తాత్కాలిక సహాయం ప్రకటించినది.

ఈ నిర్ణయం గత సెప్టెంబర్ 1 నుండి అమలు జరుపుతారు.

ఈ నిర్ణయంవల్ల 1 లక్ష 34 వేలమంది ఉద్యోగులకు ప్రయోజనం కలుగుతుంది

తాత్కాలిక సహాయంవల్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఏటా 2 కోట్ల 12 లక్షల రూపాయలు అదనంగా ఖర్చు అవుతుంది

బస్సు ప్రమాదంలో 30 మందికి గాయాలు

కొట్టాయం, ఫిబ్రవరి 23 (యు ఎన్ ఐ)

ఇడుక్కి జిల్లాలోని మూలపుర్రం వద్ద ఏదురుదురుదు ఢంకొట్టడంవల్ల బస్సు ప్రమాదంలో 30 మంది గాయపడ్డారు.

ప్రభుత్వ ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ సంఘం అధ్యర్యాన అధ్యాపక సంఘాల అధ్యర్యాన బుధవారంనాడు సెక్రటేరియట్ ఎదుట ధర్నాలు ప్రారంభమైన దృశ్యం

ఢిల్లీకి ముఖ్యమంత్రి ప్రయాణం: నేడు తిరిగిరాక

హైదరాబాద్, ఫిబ్రవరి 23 (యు ఎన్ ఐ)

కాంగ్రెస్ అధిష్ఠానవర్గం నుండి అత్యవసర పిలుపును పురస్కరించుకొని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఈ సాయంత్రమే ఢిల్లీకి బయలు దేరి వెళ్ళారు

శ్రీ నరసింహారావు ఈ సాయంత్రమే విశాఖపట్నం నుండి విమానంలో బంగళూరు వచ్చి అటనుండి ఢిల్లీకి బయలు దేరి వెళ్ళారు

రేపు హైదరాబాద్‌లో పంచతంత్ర సమావేశం జరగవలసిఉంది ఈ సమావేశానికి ముందుగానే అయన హైదరాబాదుకు తిరిగి వస్తారు ఢిల్లీలో అయన ఉండే సమయంలో వ్యవధిలోనూ శ్రీ ఉమాశంకర్ దీక్షితను కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్యను మరి కొందరు కాంగ్రెస్‌నాయకులను కలుసుకుంటారు.

రాష్ట్రంలోని కొందరు సీనియర్ నాయకులతో సహా పలువురిని కాంగ్రెస్‌నుండి బహిష్కరిస్తున్న వదంతులను గురించి శ్రీ నరసింహారావు కేంద్రనాయకులకు వివరించగలరని తెలుస్తున్నది

దీక్షతో చర్చలు

ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నిరాహారదీక్ష చేపడుతోగానే శ్రీ ఉమాశంకర్ దీక్షితను కలుసుకొని చర్చలు జరపారని తిరిగివెడ్డ యు. ఎన్ వార్తా సంస్థ తెలియజేస్తున్నది.

కాంగ్రెస్‌నుండి మరో ఇద్దరి బహిష్కరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 23 (పి.టి.ఐ)

పార్టీ అభ్యర్థులకు వ్యతిరేకంగా పోటీ చేస్తున్న మరో ఇద్దరు కాంగ్రెస్ వాదులను అదుపుపత్రాలవాటు పార్టీనుండి బహిష్కరించినట్లు ఎ. పి. సి. సి. విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

విశాఖపట్నం డి. సి. సి. ఉపాధ్యక్షుడు శ్రీ అప్పల నూర్యనారాయణరాజు. అదోని పరిషత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రీ సి. శంకరరావును కాంగ్రెస్‌నుండి బహిష్కరించారు.

తిరుగుబాటు కాంగ్రెస్ వాదులచర్యలపై నేడు పి. సి. సి. పరిశీలన

బియ్యం, ఎరువుల వ్యవహారాల్లో కోట్లు ఆర్జనచేసిన వారిపై ఇస్మాయిల్ విమర్శ

హైదరాబాద్ ఫిబ్రవరి 23 (పి. టి. ఐ)

కాంగ్రెస్ పార్టీ అధికార అభ్యర్థులకు వ్యతిరేకంగా పని చేస్తున్న వారికి సంబంధించిన అన్ని కేసులను రేపు హైదరాబాద్‌లో సమావేశం కానున్న పి. సి. సి పరిశీలిస్తుందని మహమ్మద్ ఇస్మాయిల్ నేడు తెనాలిలో ప్రకటించారు.

ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ తిరుగుబాటు కాంగ్రెస్ వాదులను "వోటర్ "శరణార్థులుగా పంపాలని" శ్రీ ఇస్మాయిల్ అన్నారు

"బియ్యం అక్రమరవాణా" వ్యవహారంతోనూ ఎరువుల వ్యవహారంలోనూ కొందరు కలం పొందించిన కోట్ల కొంది రూపాయలు అధికార కాంగ్రెస్ అభ్యర్థులకు వ్యతిరేకంగా, తిరుగుబాటు కాంగ్రెస్ వాదులకు అనుకూలంగా ఉపయోగపడగాయని శ్రీ ఇస్మాయిల్ పేర్కొనారు. "నిజానికి ఈ డబ్బు మీ (వోటర్లు) కష్టార్జితం చెన్న సొమ్ము. కనుక వాడు ఇచ్చే తీసుకోండి, కాని వోటు మటుకు కాంగ్రెస్ అభ్యర్థులకే వేయండి" అని ఆయన అన్నారు.

గుంటూరు: పార్టీలోని ప్రముఖ కార్యకర్తల్లో సామరస్య పూర్వకమైన ఎన్నికలలో అధికంగా విజయావకాశాలకై మాజీముఖ్యమంత్రి శ్రీ కిమ్మారెడ్డి పై శ్రీ కమలక్షణ దర్శకత్వపన్ని సరి అయినదని రాష్ట్రకాంగ్రెస్ అడ్హాక్ కమిటి అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ అన్నారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి సోదరుడు శ్రీ కాసు వెంగళరెడ్డి బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంలో సభ్యుడుగా ఉన్న శ్రీ వెనిగళ్ళ సత్యనారాయణ కాంగ్రెస్ అభ్యర్థులకు పోటీగా ఇండిపెండెంట్ అభ్యర్థులను నిలబెట్టి వారికోసమే పనిచేస్తూ ప్రచారం సాగిస్తున్నట్లు అనేకంగా వెల్లడులందాయనీ శ్రీ ఇస్మాయిల్ అన్నారు.

జిల్లా కేంద్రాలకు బ్యాలెట్ పత్రాల రవాణా

హైదరాబాద్, ఫిబ్రవరి 23 (పి.టి.ఐ)

ఆంధ్రప్రదేశ్ విధానసభ ఎన్నికలకై 2 కోట్ల 30 లక్షల మంది ఓటర్లకు అవసరమైన బ్యాలెట్ పత్రాల ముద్రణ పూర్తి అయి ఆయా జిల్లా కేంద్రాలకు ఈనెల 20వ పంపించారని నేడు విడుదలయిన ప్రభుత్వ ప్రకటనవల్ల తెలుస్తున్నది.

ఆడిటర్ జనరల్ రంగనాథన్ రాజీనామా సమర్పణ

నూతన చట్టంద్వారా విధుల నిర్వహణలో ఉత్తరాధికారికి సౌలభ్యానికై స్వచ్ఛంద నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23 (యుఎన్ఐ)

భారత కంట్రోలర్ ఆడిటర్ జనరల్ శ్రీ ఎస్ రంగనాథన్ తన పదవీకాలం పూర్తికావటానికి 6 నెలలు ముందుగానే వచ్చే మార్చి చివరకు తనను పదవీ బాధ్యతలనుండి విముక్తుడ్ని చేయాలని కోరుతూ తన రాజీనామా పత్రాన్ని రాష్ట్రపతికి అందజేశారు.

శ్రీ రంగనాథన్‌ను ఐదేళ్ల నెలల పదవి నుండి వైదొలగడానికి అనుమతి ఇస్తారు. ఈలోగా రాష్ట్రపతి కొత్త ఆడిటర్ జనరల్‌ను నియమిస్తారని తెలుస్తున్నది.

భారత కంట్రోలర్ ఆడిటర్ జనరల్ విధులు అధికారాలను గూర్చి ఇటీవలపార్లమెంటు నూతన చట్టాన్ని ఆమోదించటమూ మార్చి నెలలో అనేక రాష్ట్రాలలో నూతన ప్రభుత్వాలు ఏర్పడబోతుండటము దృష్ట్యా ప్రజా వ్యయాలపై సాధనకై కొత్త కంట్రోలర్ ఆడిటర్ జనరల్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్వర్గగల ఆర్థిక విధానాలను సత్వరమే అమలుజరిపేందుకు అవకాశాన్ని కల్పించేనిమిత్తమై శ్రీ రంగనాథన్ తన పదవికి రాజీనామా చేసినట్లు తెలుస్తున్నది.

శ్రీ రంగనాథన్ తనపదవీకాలం పూర్తి అయేవరకూ ఆపదవిలోఉండి పనిలో నూతన కంట్రోలర్ ఆడిటర్ జనరల్ ఈ ఆర్థిక విధానాలు అమలుజరిపేందుకు మరి కొంతకాలమవుతుంది. తప్పనిసరి కాకున్న కారణాలగా ఆలస్యంలేకుండా తిరిగి రాజీనామా చేసినట్లు శ్రీ రంగనాథన్ తెలియజేశారు

నూతన ఆడిటర్ జనరల్ తన విధుల నిర్వహణకై ఏ స్వతంత్రగా రాష్ట్రాలలోపర్యటించవలసియున్నది. ఈప్రస్తుత ఆయన ఏప్రిల్ 1వ తేదీలోగానే పదవీ బాధ్యతలు స్వీకరించినట్లయితే ఆయన నిర్వహించవలసిన బాధ్యతలు సులభ సాధ్యమౌతాయని శ్రీ రంగనాథన్ అన్నారు.

రాజ్యాంగం 148 సూత్రం ప్రకారం కంట్రోలర్ ఆడిటర్ జనరల్ నియామకం కాని, తొలగింపుకాని రాష్ట్రపతి ఉత్తర్వుద్వారా మాత్రమే జరుగుతాయి. సుప్రీంకోర్టు జడ్జీల నియామకంలో మాదిరిగానే కేంద్ర ప్రభుత్వానికి ఈ నియామకంపై గాని, తొలగింపుపైగాని అధికారం ఉండదు.

కంట్రోలర్ జనరల్ పదవీ విరమణ చేసిన తర్వాత కేంద్రప్రభుత్వ ఉద్యోగం కాని, రాష్ట్రప్రభుత్వోద్యోగం కాని స్వీకరించే వీలుండదు.

లూనా - 20 నుండి భూమికి రాకెట్ ప్రయోగం

మాస్కో, ఫిబ్రవరి 23 (ఏ ఎన్ ఐ)

సోమవారంనాడు చంద్రగ్రహంపైదిగిన సోవియెట్ రోదసినౌక లూనా-20 నేడు భూమికి ఒకరాకెట్‌ను ప్రయోగించినదని టాస్‌వారా సంస్థ ప్రకటించినది

ఈ రాకెట్ భూమికి చంద్రగ్రహపు మట్టి నమూనాలను తీసుకొని వస్తున్నదని ఈరాకెట్‌ను ప్రయోగించడంలో లూనా-20 తన లక్ష్యాన్ని పూర్తిచేసినదని టాస్ పేర్కొన్నది.

పచ్చినెల రాజ్యసభ ద్వైవార్షిక ఎన్నికలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23 (ఏ.టి.ఐ)

రాజ్యసభకు జరిగే ద్వైవార్షిక ఎన్నికలు వచ్చే ఏప్రిల్ 2వ తేదీలోగా పూర్తి అవడంతో 248 స్థానాలకల రాజ్యసభలోని పార్టీల బలాబలాలలో గమనార్హమైన మార్పులు వస్తాయి.

మార్చి ఆఖరులోగా రాజ్యసభకు 72 మంది సభ్యులను పదహారు రాష్ట్రాలవిధాన సభలు ఎన్నుకొనవలసి ఉన్నది. వీనిలో 12 రాష్ట్రాల విధాన సభలకు ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్నాయి. ఏప్రిల్ 2వ తేదీన 68 మంది రాజ్యసభ సభ్యులు రిటైరవుతున్నారు. గుజరాత్ నుండి రెండు సీటులు ఒకటి నుండి ఒకటి కొన్నవి మిత్రం నాలుగు స్థానాలను భర్తీ చేయవలసి ఉన్నది. వీరుకాక నలుగురు నామినేటెడ్ సభ్యులు రిటైర్ అవుతారు. వారి స్థానాలను కూడా భర్తీ చేయవలసి ఉన్నది

వైద్యుల్ కోటాతో సంబంధం లేకుండా మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్ అస్సాంలనుండి ఒకొక్కరి చొప్పున ముగ్గురిని రాజ్యసభకు ఎన్నుకొనవలసి ఉన్నది.

అధికార కాంగ్రెస్‌కు 1971 లో జరిగిన లోక్‌సభ అంతర ఎన్నికలలో అత్యధిక మెజారిటి (3/4 స్థానాలు) లభించినా ఎగువ సభలో మెజారిటిలేదు 1969 లో కాంగ్రెస్ చీలిపోవడంవల్ల ఈ పరిస్థితి ఏర్పడినది

విధానసభల ఎన్నికల ఫలితాలు వెల్లడి

(మిగతా 2వ పేజీలో)

విమానం మళ్ళింపు సంఘటనపై ఢిల్లీ పెరేసుల దర్యాప్తు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 23 (పి.టి.ఐ)

సోమవారం రాత్రి పాలెం విమానాశ్రయంలో ఉపద్రవం సంభవించి గగన విమానంలో ఎక్కి ఆ విమానాన్ని దారి మళ్ళించి ఏదెన్‌కు తీసుకుపోవాలని ముగ్గురు ఓమన్ దేశస్థుల కార్యకలాపాలపై ఢిల్లీ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు

కైరోనుండి లండన్‌మీదుగా యూనెల 21వ తేదీన వారు ఢిల్లీ వచ్చారు అదే మార్గంలో వెనుతిరిగి వెళ్ళడానికి వారు ఎయిర్ ఇండియా టికెట్ కొన్నారు

సోమవారంరాత్రి ఈ విమానం బయలుదేరడానికి కొద్దిగంటలముందుగా యిటికెట్లను లహరి సెక్రటరీలో మార్చుకున్నారు.

ఇంతకు మునుపే యీ ముగురిని గూర్చిన ఇతర సమాచారం తెలియలేదు దర్యాప్తు కొనసాగుతున్నది.

పాకిస్థానలోని పెషావర్ ఆనరల్ యీ సంఘటనకు సంబంధించి తమకు తెలిసిన సమాచారాన్ని పశ్చిమ జర్మనీ పాకిస్థాన్ కు అంతర్జాతీయ పౌరవిమాన సంస్థకు తెలియచేశారు

విమానం సిబ్బంది 16మందిలో ఇద్దరిని విడుదల చేశారు. విమానం ఇంకా ఏదెన్‌లోనే ఉన్నది విమానం విడుదలకు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు ఈ విమానాన్ని దారిమళ్ళించిన కారణాన్ని దుండగులు ప్రకటించలేదు

దుండగులు నిన్నవిడుదలచేసిన ప్రయాణికులు 127 మందిని సిబ్బంది తమ్మని ఫ్రాంక్‌ఫర్ తీసుకరావడానికై ఏ లో లోంచిగ విమానాన్ని పిడెన్‌కు పంపినట్లు "లుఫ్ హా" ఫ్రాంక్‌ఫర్ పత్రికలు ప్రకటించారు

ఇథియోపియాలోని పాలసీనా గెరిలా అధిపతివర్గం నుండి ఉత్తర్వులు వచ్చే వరకు విమానాన్ని విడిచిపెట్టబడదని దుండగుల ప్రకటించారు విమానంలో సేలు పదార్థాలను నాటి ఉంచారు పోలీసుల దగ్గరకు వచ్చే విమానాన్ని పేల్చివేస్తామని హెచ్చరించారు

హాంబర్గ్: అరబ్ గెరిలాలు మళ్ళించిన విమానంనుండి 87 మంది ప్రయాణికులు నేడు హాంబర్గ్‌కు తిరిగి వచ్చారు.

సుప్రీంకోర్టు నుండి మధోర్ దరఖాస్తు ఉపసంహరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23

బ్యాలెట్ పత్రాలకు రక్షణలు పూనినారన్న తమ ఆరోపణను రుజువు పరచడానికి అను ఆ పత్రాలను అసిద్ధ చేయడానికి పోలీసు అనుమతించకపోవడంవల్ల సుప్రీంకోర్టుకు విజ్ఞప్తి చేసిన అమృత దరఖాస్తును ఉపసంహరించుకున్నట్లు నాయకుడు శ్రీ బలరాజ్ మధోక్ ఉపసంహరించుకున్నారు

వేర్పాటు ధోరణులను సహించేది లేదని ప్రధాని హెచ్చరిక

జబల్‌పూర్ ఫిబ్రవరి 23 (పి టి ఐ)

మతోన్మాదాన్ని రెచ్చగొడే వారిని, వేర్పాటు ధోరణులను అణచివేసే పనే వారని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు గట్టిగా హెచ్చరించారు వారి విషయంలో చాలా కాలంగా ఓర్పు వహిస్తున్నానని, ఇక ఏమాత్రం సహించేది లేదని అదే అన్నారు

ఎన్నికల సభలో ప్రసంగిస్తూ "నేనెవ్వరినీ బెదిరించదలచలేదు అయితే ఒక విషయం స్పష్టం చేయదలిచాను నేనేమైనా ఒక నిర్ణయానికొచ్చాక ఆపని చేయకుండా ఎవరికీ నిన్నాపలేదు" అని శ్రీమతి ఇందిరాగాంధీ అన్నారు

కొందరు విద్యార్థులు అనవసరపు కార్యకలాపాలలో అలర్ తెలియగా ప్రధాని మందలించారు

తాత్కాలిక ముఖ్యమంత్రిని కానని పి. సి. సేథీ స్పష్టీకరణ

ఉజ్జయిని ఫిబ్రవరి 23

మధ్య ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశ్ చంద్రసేథీ తాను తాత్కాలిక ముఖ్యమంత్రిని కానని నేడు స్పష్టం చేశారు.

ఎన్నికల తరువాత ఆయన ముఖ్యమంత్రిగా ఉంటారో లేదో అని అనుమానించేవారికి సమాధానం చెబుతూ శ్రీ సేథీ ఈ విషయంలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, మాజీ ముఖ్యమంత్రి శ్రీ డి. పి. మిశ్రా ఆశీర్వాదాలు తమకు ఉన్నాయని అన్నారు మరో మాజీ ముఖ్యమంత్రి అయిన శ్రీ శ్యామచరణ శుక్లా కూడా సంపూర్ణ సహకారం అందజేస్తామన్నారని అయన తెలిపారు

మొత్తం 296 అసెంబ్లీ స్థానాలలో తమకు 200 స్థానాలు లభించగలవని ఆయన అన్నారు

లక్షరూపాయల మేరకు మోసం చేసిన వ్యక్తుల అరెస్టు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 23

రాష్ట్ర విద్యుత్ బోర్డులోని ఒక ఉద్యోగితోసహా ఐదుగురిని నాగార్జున సాగర్ వద్ద మిగిలిన ఇసుమురాగి రద్దీని అమ్మబోయిన లక్షరూపాయలవరకు బ్లైఫార్ వ్యాపారానికి గత మే నెలలో మోసంచేసిన స్థానిక యువకుని నిన్న అరెస్టుచేశారు.

ఈ యువకుని నేడు సికింద్రాబాద్ గాంధీ విద్యుత్ బోర్డు ఉద్యోగి పల్లూరి కృష్ణకుమార్ తరఫున తెలిసి ఈమోసం చేశాడని పోలీసులాడుతున్నారు. కృష్ణకుమార్‌ను కూడా పోలీసులు అరెస్టుచేశారు.

కృష్ణకుమార్ మాజీ ఉపముఖ్యమంత్రి వి. వి. నరసింగరావుకు పర్సనల్ రేడిస్టెంట్‌గా పని చేశారు.

ఈ ఇద్దరు నకిలీ పర్మిట్ కాలు కార్యకర్తల్ని పేర రంగ సంతకాన్ని చేసి నాగార్జునసాగర్ వద్ద కల ఇసుము రాగి రద్దీని విడుదల చేస్తున్నట్లు బూటకపు ఉత్తర్వును సృష్టించారు ఇద్దరు నిందితులను అదీలాబాద్ జిల్లాలో ఉంచారు

బొంబాయిలో కాంగ్రెస్ కార్యకర్త హత్య

బొంబాయి, ఫిబ్రవరి 23 (యు ఎన్ ఐ)

ఉత్తర బొంబాయిలోని విక్రోలిపట్టణ కాంగ్రెస్ ఎన్నికల పంపకం ఎవరోపిలుపు పోయిన సందర్భంగా జరిగిన తగాదాలో ఎన్ ఎస్ పటేల్ అనే కాంగ్రెస్ కార్యకర్త కత్తిపోటుకు గురికావడం మరణించారు. ఈ సందర్భంలో ఇద్దరు శివసేనకార్యకర్తలకు అరెస్టు చేశారు.

పంచాంగం

గురువారం, ఫిబ్రవరి 24

శ్రీ ప్రజోత్పత్తి చాంద్రమాన విరోధికృత నామ సంవత్సర పాల్గుణ శుక్ల దశమి ఉదయం గం. 7-81 నిం॥ వరకు తదుపరి ఏకాదశి అర్ధరాత్రి గం. 11-8 నిం॥ వరకు, తర్వాత పునర్వసు నక్షత్రం ఉదయంగం 7-59 నిం॥ నుండి 9-34 నిం॥ వరకు

దినమంతయూ సర్వసాధారణముగా శుభము.

ఉదయము క్షౌరంగం సంబంధ వినయములకూ, వ్యయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ స్వీకృతులేవన్నకూ, గృహనవనీతయందు మార్పులకూ వ్యాపార కొనుగోలు వినయములకూ శుభము.

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపారపు ఒప్పందములకూ గృహములు తూములు కొనుగోలు చేయుటకు వ్యయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ స్వీకృతులేవన్నకూ, బహింగనములకూ శుభము

వ్యాపారరంగం:- పెండ అంగారములు స్థాపకులు. క్షేత్ర దర పెచ్చును నూనెలు, నూనెగింజలు, వస్త్ర జనవరాల యథాతథముగా నుండును

ఆంధ్రభూమి

గురువారం, 24 ఫిబ్రవరి 1972

ఎన్నికలు: కుడ్య చిత్రకళ

ఎన్నికలలో అభ్యర్థిగా నిలబడే హక్కు వోటర్ల జాబితాలో పేరు నమోదు చేయించుకున్న ప్రతి వయోజనునికీ ఉంది:- మనది ప్రజాస్వామ్య వ్యవస్థ:- వోటు వేయడం ప్రాథమికహక్కు:- ఎన్నికలలో పోటీ చేయడంకూడా ప్రాథమిక హక్కు:- నిర్బంధంగా వోటువెయ్యాలనే శాసనం యింతవరకూ రాలేదు:- పోటీ చెయ్యాలనే నిర్బంధం అంతకంటె లేదు:- ఇష్టమున్నవాళ్లు వోటువేస్తారు:- సరేదా ఉన్నవాళ్లు పోటీలో నిలబడతారు

వోటరుగా పేరు రిజిస్టరు చేయించుకోవడానికి నియమావళి ఉంది:- వెయ్యడానికిసైతం రూల్సున్నాయి:- వోటరుగా ఒక ప్రాంతం జాబితాలో ఉన్నవ్యక్తి, మరొకప్రాంతంలో వోటు వెయ్యడం నిషేధం:- అభ్యర్థులకుకూడా బోలెడన్ని నియమాలున్నాయి:- అనగా హక్కులూ, బాధ్యతలూ కలిసిఉంటాయని అర్థం:- బాధ్యతలులేని హక్కులుండవు

అభ్యర్థులుగా పోటీరంగంలో దిగిన గౌరవనీయులు ప్రజాసేవకులు:- గెలిస్తే ప్రజలమీద అధికారం చెలాయించడం ద్వారా ప్రజల్ని సేవిస్తారు:- అధికారంతో ప్రజల్ని శాసించేవారు సేవకులు ఎలా అవుతారని ప్రశ్నించరాదు:- "సేవ" అనే పదానికి గంపెడు అర్థాలున్నాయి: సేవలో రకాలుంటాయి.

విధానసభకు ఎన్నికలు జరగబోతున్నాయి:- పార్టీలవారూ, ఇండిపెండెంట్లూ ప్రజల్ని ఆకర్షించడానికి వివిధరీతుల్లో ప్రచారం చేస్తున్నారు:- పార్టీ మనతనూ, తమ పాలసీల నాణ్యాన్ని బోధిస్తున్నారు:- ఆయా ప్రాంతాలలో పెత్తందార్లనూ, నుబేదార్లనూ ఆకట్టుకుని, కులంపెద్దలను కూడదీసి, వాళ్లద్వారా "కువ్వ" వోట్లను దఖలుపర్చుకునే ప్రయత్నాలు జరుగుతూనే ఉంటాయి:- అనుయాయులూ, కార్యకర్తలూ, ఇంటింటికీ తమ పార్టీ గొప్పతనాన్నీ, అభ్యర్థి యోగ్యతలనూ వర్ణిస్తారు:- ప్రచారమార్గాలు యింకా చాలా ఉన్నాయి.

అలాంటి వాటితో అంతగా బాధలేదు.

ఇన్ని మార్గాలవలంబించినా. ఒకానొక మొరటురకం ప్రచారపద్ధతికి అభ్యర్థులు నేటివరకూ స్వస్తి చెప్పకపోవడం విచారకరం:- అదేమిటంటే, కనబడిన ప్రతి గోడమీదా తాటికాయలంతేసి అక్షరాలతో నినాదాలు రాయించడం:- ఎన్నికల గుర్తు బొమ్మలు వేయించడం:- ఆ విధంగా గోడలన్నీ బరాబు చేయడం.

అభ్యర్థులందరూ తాము ప్రజాసేవకులమని హామీస్తారు:- గంపెడు వాగ్దానాలు చేస్తారు:- ప్రజలకు సేవచేసి తరించడమే తమ జీవితాశయమంటారు.

అలాంటి మాన్యులు ప్రారంభంలోనే బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తే ఎలా:- ఎన్నికలలో పోటీచేసే హక్కుతోపాటు గోడలన్నీ బరాబుచేసే హక్కుకూడా వాళ్లకున్నదా:- గోడలు వాళ్లవికావు:- ప్రయివేటు వ్యక్తుల యింటిగోడలవి:- తప్పితే, ప్రయివేటు, పబ్లిక్ కంపెనీల వాళ్లవి:- ప్రభుత్వం ఆఫీసులవి:- వాటి గోడలన్నింటినీ మలినంచేసే హక్కు అభ్యర్థులకు ఎవరిచ్చారు?

చూడడానికి అసహ్యమైన అక్షరాలు:- తప్పుల తడకలు:- వరమ వికృతమైన బొమ్మలు:- చవకబారు నినాదాలు:- తారుతో రాసేస్తారు:- లేదా ఏవేవో రంగులు పులిమేస్తారు:- ఎన్నికల సమయం వస్తే చాలును నగరం, పట్టం, గ్రామం, అన్నీ మహా వికృతంగా తయారవుతాయి:- గోడమీది రాతల్ని చెరపాలంటే గృహస్థులకు బోలెడంత డబ్బుఖర్చు:- అభ్యర్థులు తమ అవసరం కోసం పోటీచేస్తే, ప్రయివేటు యిళ్ల స్వంతదార్లూ, అద్దెకున్నవాళ్లు శిక్ష అనుభవించాలా?

నిస్సందేహంగా యిది నంమ వ్యతిరేకచర్య:- అరికట్టడానికి గృహయజమానులందరూ కలిసి ఉద్యమం ప్రారంభించడం చాలా అవసరం:- రాష్ట్రప్రభుత్వం కలగచేసుకోవాలి:- జంటనగరాల వీధులన్నీ వికృతంగా కనబడుతున్నాయి:- పోటీచేసే అభ్యర్థులు ఎన్నెన్నో విధినిషేధాలను పాటించాలి:- గోడమీద రాతల్నీ, బొమ్మల్నీ, ఎన్నికల కమిషన్‌వారు నిషేధిస్తే బాగుంటుంది.

సినిమా పోస్టర్లు అంటించడానికి రూల్సున్నాయి:- వాటికి కొన్ని స్థలాలు కేటాయించారు:- అంటించిన ప్రతి పోస్టరుమీదా మున్సిపాలిటీవారు పన్ను వసూలుచేస్తారు:- వ్యాపార ప్రకటనల "[illegible]"ల మీద సైతం పన్ను విధిస్తారు:- ఎన్నికల అభ్యర్థులకు యింతగా పట్టవగ్గాలులేని స్వేచ్ఛ ఎందుకివ్వాలి:- ప్రతి గోడకూ బరాబుచేస్తే నగర, పట్టణప్రజలు నోరులేని జీవులవలె భరించాలా?

హైదరాబాద్ కార్పొరేషన్ అధికారులకూ, జిల్లాలలో మున్సిపాలిటీవారికి ఒక సూచన:- వనరులు లేవని మోష పెడుతూం ఊరుకకదా, గోడలు అసహ్యం చేస్తున్న ఎన్నికల రాతలమీద పన్నులు వసూలు చెయ్యరాదా:- నగరంలో ఒక్కొక్కపార్టీ, లేదా ఒక్కొక్క అభ్యర్థి రాయించిన అక్షరాలన్నీ లెక్కపెట్టించి, అక్షరానికి పదిపైసల వసూలుచేసే బోలెడంత ఆదాయం వస్తుంది:- అలా వసూలుచేసిన ఆదాయంలో మున్సిపాలిటీవారు నగరాభివృద్ధి పనులు చేపట్టాలి:- ఇలా చేస్తే ఎన్నికల రాతలమీద పన్నులు వసూలు చెయ్యడం అన్యాయమనే ప్రశ్న ఉదయించదు:- ప్రజలు ఆ పనికిమాలిన రాతలను ఎగబడి కొంటున్నారు.

3 గంటల 50 నిముషాలపేపు నిన్నటి చర్చల అనంతరమువిపరీతమైనపడాటికి అమెరికా అధ్యక్షుని సమాచారశాఖాధికారి రోనాల్డ్ జేగర్ నిరాకరించినా, ఆయన వందనంపై తనవినిపిన మంద హాసమే చర్చలు సవ్యంగా సాగుతున్నాయనడానికి నిదర్శనంగా భావించవచ్చు.

చర్చలు ముగిసిన వెంటనే అతిథి గృహానికి వెళ్ళి త్వరగా భోజనం ముగించుకొని "రెడ్‌పుమన్ డిటాచ్‌మెంట్" (అడుగు పహారా దళం) అనే ఆధునిక విప్లవాత్మక సంగీత రూపకాన్ని తిలకించడానికి నిక్సన్ దంపతులు వెళ్ళారు.

మావో సతి చియాంగ్ చింగ్, చౌఎన్‌లై సతి, కూడా వారితోపాటు ఉన్నారు

నిక్సన్ సరసన చౌఎన్‌లై ఆసీనులై ఉన్నారు నిక్సన్ దంపతుల మధ్యన ఒక దుభాషి ఉన్నారు

నిక్సన్ నిన్న చౌఎన్‌లైతో జరిపిన చర్చలలో ఆయన ప్రధాని సలహాదారు డాక్టర్ కిసింజర్‌కూడా పాల్గొన్నారు.

పేకింగ్ వర్తకులలో నిక్సన్ చర్చలన వార్తలు బాగా విపులంగా ప్రచురించినా, అమెరికాతో సఖ్యతకు చైనా ఇస్తున్న ప్రాధాన్యాన్ని మాత్రం అంతగా వ్యక్తం కాసియలేదని దౌత్య విలేకరి పేర్కొంటున్నారు

"22 సంవత్సరాల వైషమ్యానికి స్వస్తి చెప్పి సహకారానికి, ఆసియాలో సుస్థిరత్వానికి మార్గం కనుగొనాలనే విషయంలో నిక్సన్ చిత్తశుద్ధిగురించి ప్రథమ సమావేశంలోనే మావోకు చౌఎన్‌లైకు నమ్మకం కలిగినదనేది నిస్సందేహం" అని ఆ విలేకరి అన్నారు.

ఇక్కడి పత్రికలలో విశాలం ప్రచురించడం ఆరుదు. అందులో ఏడు వ్యాసాలు ఒకే రోజుల ప్రచురించడం అసాధారణమైనది.

"మా అమెరికన్ మిత్రులు ముందుగా తమ పత్రికలలో వ్యాసాలు ప్రచురించే అవకాశం ఇవ్వడానికి మానవతకలు అగి ఉన్నారు" అని చైనీస్ అధికారి తెలిపారు.

మావో, చౌఎన్‌లైలతో నిక్సన్ చర్చలను వివరిస్తూ గోడంపై పోస్టరు అంటించారు. ప్రజలు ఆసక్తితో వాటిని చూస్తున్నారు

మావో సతిని చూడాలని నిక్సన్ సతి కోరారు అందుకని ఆమె థియేటర్‌కు వచ్చారు. అదిగాక ఆ సంగీత రూపకం ఆమె రూపొందించారు

ఒక బాలికను తూస్వామి అమ్మివేయబోతుండగా, ఆమె రక్షించకొని చివరకు ఎర్రసైన్యంలో చేరి వాంగ్‌కై కేక్‌పిలాకు వ్యతిరేకంగా పోరాటంలో పాలొనడం ఈ నాటకం కథావస్తువు

నాటకం విశేషాలను వివరించే కరపత్రములో చివరన "మావోసేటుంగ్ వర్తకం క్రింద విజయ సౌధపరకై ముందుకు ముందుకు సాగిపోదాం" అని వివరాలు ఉన్నవి.

అధ్యక్షుడు నిక్సన్ ప్రధాని చౌఎన్‌లైతో చర్చలు జరుపుతుండగా అమెరికా విదేశాంగ మంత్రి రోజర్స్ చైనా విదేశాంగ మంత్రితో సంప్రదింపులు జరిపారు

దేశాన్ని అమెరికాకు తాకట్టుపెడుతున్నట్లు ఫుట్టోపై విమర్శ

ఇస్లామాబాద్, ఫిబ్రవరి 23 (పి.టి.ఐ)

అమెరికా, చైనాలు నాయకుల సంభాషణలు ముగిసిన అనంతరమే భారతదేశంతో సంప్రదింపులకు పీఠవేయడంపై పాకిస్తాన్ అధ్యక్షుడు భుట్టో విమర్శించారు. అమెరికా అధ్యక్షుడు నిక్సన్ చైనాలో నిన్న సుదీర్ఘంగా చర్చలు జరిపారు అమెరికా అధ్యక్షుడు చైనీస్ నాయకులు మావో, చౌఎన్‌లైతో చర్చలు జరుపుతున్న దృశ్యాలు ఫోటోలు ఏడిచూపిన, విపులమైన వార్తలను చైనీస్ పత్రికలు ప్రచురించాయి. ప్రజలు ఆ పత్రికలను ఎగబడి కొంటున్నారు.

3 గంటల 50 నిముషాలపేపు నిన్నటి చర్చల అనంతరమువిపరీతమైనపడానికి అమెరికా అధ్యక్షుని సమాచారశాఖాధికారి రోనాల్డ్ జేగర్ నిరాకరించినా, ఆయన వందనంపై తనవినిపిన మందహాసమే చర్చలు సవ్యంగా సాగుతున్నాయనడానికి నిదర్శనంగా భావించవచ్చు.

చర్చలు ముగిసిన వెంటనే అతిథి గృహానికి వెళ్ళి త్వరగా భోజనం ముగించుకొని "రెడ్‌పుమన్ డిటాచ్‌మెంట్" (అడుగు పహారా దళం) అనే ఆధునిక విప్లవాత్మక సంగీత రూపకాన్ని తిలకించడానికి నిక్సన్ దంపతులు వెళ్ళారు.

మావో సతి చియాంగ్ చింగ్, చౌఎన్‌లై సతి, కూడా వారితోపాటు ఉన్నారు

నిక్సన్ సరసన చౌఎన్‌లై ఆసీనులై ఉన్నారు నిక్సన్ దంపతుల మధ్యన ఒక దుభాషి ఉన్నారు

నిక్సన్ నిన్న చౌఎన్‌లైతో జరిపిన చర్చలలో ఆయన ప్రధాని సలహాదారు డాక్టర్ కిసింజర్‌కూడా పాల్గొన్నారు.

పేకింగ్ వర్తకులలో నిక్సన్ చర్చలన వార్తలు బాగా విపులంగా ప్రచురించినా, అమెరికాతో సఖ్యతకు చైనా ఇస్తున్న ప్రాధాన్యాన్ని మాత్రం అంతగా వ్యక్తం కాసియలేదని దౌత్య విలేకరి పేర్కొంటున్నారు

"22 సంవత్సరాల వైషమ్యానికి స్వస్తి చెప్పి సహకారానికి, ఆసియాలో సుస్థిరత్వానికి మార్గం కనుగొనాలనే విషయంలో నిక్సన్ చిత్తశుద్ధిగురించి ప్రథమ సమావేశంలోనే మావోకు చౌఎన్‌లైకు నమ్మకం కలిగినదనేది నిస్సందేహం" అని ఆ విలేకరి అన్నారు.

ఇక్కడి పత్రికలలో విశాలం ప్రచురించడం అరుదు. అందులో ఏడు వ్యాసాలు ఒకే రోజుల ప్రచురించడం అసాధారణమైనది.

"మా అమెరికన్ మిత్రులు ముందుగా తమ పత్రికలలో వ్యాసాలు ప్రచురించే అవకాశం ఇవ్వడానికి మానవతకలు అగి ఉన్నారు" అని చైనీస్ అధికారి తెలిపారు.

మావో, చౌఎన్‌లైలతో నిక్సన్ చర్చలను వివరిస్తూ గోడంపై పోస్టరు అంటించారు. ప్రజలు ఆసక్తితో వాటిని చూస్తున్నారు

మావో సతిని చూడాలని నిక్సన్ సతి కోరారు అందుకని ఆమె థియేటర్‌కు వచ్చారు. అదిగాక ఆ సంగీత రూపకం ఆమె రూపొందించారు

ఒక బాలికను తూస్వామి అమ్మివేయబోతుండగా, ఆమె రక్షించకొని చివరకు ఎర్రసైన్యంలో చేరి వాంగ్‌కై కేక్‌పిలాకు వ్యతిరేకంగా పోరాటంలో పాలొనడం ఈ నాటకం కథావస్తువు

నాటకం విశేషాలను వివరించే కరపత్రములో చివరన "మావోసేటుంగ్ వర్తకం క్రింద విజయ సౌధపరకై ముందుకు ముందుకు సాగిపోదాం" అని వివరాలు ఉన్నవి.

అధ్యక్షుడు నిక్సన్ ప్రధాని చౌఎన్‌లైతో చర్చలు జరుపుతుండగా అమెరికా విదేశాంగ మంత్రి రోజర్స్ చైనా విదేశాంగ మంత్రితో సంప్రదింపులు జరిపారు

చిన్నరాష్ట్రాల ఏర్పాటు సమస్యపై 25న నగరంలో సదస్సు

హైదరాబాద్, ఫిబ్రవరి 23 (పి. ఎస్. ఎస్)

దేశంలో చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు గల అవకాశాల గురించి చర్చించడానికై తుది 25న ఇక్కడి ఒక సదస్సు జరుగుతుంది

సమతు ప్రత్యేక తెలంగాణా వాది శ్రీ వందేమాతరం రామచంద్రరావు ఈ సదస్సును ఏర్పాటు చేస్తున్నారు.

పార్లమెంటు మాజీ సభ్యులు శ్రీయుతులు ప్రకాశ్ వీరశాస్త్రి, జార్జ్ ఫెర్నాండెజ్, ప్రస్తుత సభ్యుడు శ్రీ శాంతారామ్ రోకడే తదితర ప్రముఖులు ప్రసంగిస్తారు

రాజ్యసభ ఎన్నికలు

(1వ పేజీ తరువాయి)

ఆయిన తర్వాతకాని రాజ్యసభలో అధికార కాంగ్రెస్ ఎమేరకు తనబలాన్ని వృద్ధిచేసుకోగలదో స్పష్టంకాదు

లోకసభ మొత్తంస్థానాలసంఖ్య 523

రాజ్యసభ స్థానాల సంఖ్యను 244 నుండి 248కు పెంచారు సేషెల్సు, మిజోరామ్, అరుణాచల్ రాష్ట్రాలకు ఒకొక్కటి చొప్పున రాజ్యసభలో స్థానాలను పెంచారు

రాజ్యసభలో అధికార కాంగ్రెస్ బలం 108 నుండి ప్రతిపక్షకాంగ్రెస్ బలం సంవత్సర కాలంలో 40 నుండి 25కు తగ్గినది.

జమ్మూ కాశ్మీర్ కేరళమండి నవ్వెంబరులో రాజ్యసభకు ద్వైవార్షిక ఎన్నికలు జరగవు. కేరళనుండికల ముగ్గురుసభ్యులు 1973 ఎప్రిల్‌లో రిటైరవుతారు జమ్మూ కాశ్మీరునుండి ఒక సభ్యుడు 1972 నవంబరులో రిటైరవుతారు

రాజ్యసభ సమావేశం మార్చి 13న ప్రారంభమై ఎప్రిల్ 14 వరకు కొనసాగుతుంది. మే నెలలోకూడా రాజ్యసభ సమావేశం జరుగుతుంది.

క్రీడాభూమి

మైసూరు విద్యార్థి ప్రకాశ్ జాతీయ బాడ్మింటన్ పోటీ ఫైనల్స్‌కు చేరిక

మద్రాస్ ఫిబ్రవరి 23 (యు. ఎన్. ఐ)

జాతీయ బాడ్మింటన్ సురేష్ గోయల్‌ను నిన్న ఓడించిన మైసూర్ అబ్బాయి పి. ప్రకాశ్ నేడు రాజాజీ హాల్‌లో 11-16, 15-2 15-12 స్కోర్లతో ఓడించి జాతీయ బ్యాడ్మింటన్ ఫైనల్స్‌కు చేరుకున్నాడు.

18 సం.వత్సరాల కాలేజ్ విద్యార్థి ప్రకాశ్, జాతీయ స్థాయి అబ్బాయి సురేష్ గోయల్ చేసిన ప్రతిఘటనను సైప్ బ్యాక్‌తో తప్పించుకోగ్గ అడుగడుగునా తన పటిమను ప్రదర్శించాడు. నిన్నటి ఆటలో తన విజయం కాకతాళీయంకాదని పదుమందికి నిరూపించాడు. సెమీ ఫైనల్స్‌లో ప్రకాశ్ రుజువు చేసుకున్నాడు.

ప్రకాశ్ ఇప్పుడు టోర్నమెంట్ అనుభవాలతో ఆనందిస్తున్నాడు

ఒలింపిక్ హాకీ పోటీలో పాల్గొనే భారతజట్టుకు మాజీ కెప్టెన్ బాబుశిక్షణ

లక్నో, ఫిబ్రవరి 23

మ్యూనిచ్‌లో జరిగే ఒలింపిక్ పోటీలలో పాల్గొనే భారత హాకీ జట్టుకు మాజీ కెప్టెన్ హరీ పెద్దకోటన్ ఆహ్వానాన్ని తాను అంగీకరించాడని, అక్టోబర్ 10వ తేదీ నుండి మూడు వారాలపాటు శిక్షణ శిబిరం నిర్వహించుకోగలనని ఆయన తెలిపారు ను మా రు 60 మంది యీ శిబిరంలో పాల్గొనగలరనికూడా బాబు తెలిపారు

బాస్కెట్ బాల్ పోటీలో ఆంధ్రా పోలీస్ ఓటమి

కొటాయం ఫిబ్రవరి 23 (యు ఎన్ ఐ)

జేసీలీ ట్రాఫీ రెండవ అఖిల భారత బాస్కెట్ బాల్ పోటీలో ఆంధ్రా పోలీస్‌జట్టును, జేసీలీ బాలికజట్టు ఓడించినది

సరిహద్దు రక్షణ దళం దురాండ్ ఫుట్‌బాల్ ఫైనల్స్‌కు చేరిక

న్యూఢిల్లీ ఫిబ్రవరి 23 (యు ఎన్ ఐ)

దురాండ్ ఫుట్ బాల్ టోర్నమెంట్ సెమీఫైనల్స్‌లో నేడు డెహ్రాడూన్ గూర్ఖా బ్రిగేడ్‌ను 2-1 స్కోర్లతో ఓడించి బలందర్ సరిహద్దు రక్షణ దళం (బి ఎస్ ఎఫ్) ఫైనల్స్‌కు చేరుకున్నది

ఓడర్స్ జట్టుకు సరిహద్దు రక్షణ దళానికి మధ్య ఫైనల్స్ ఆట శనివారం జరుగుతుంది

ఆట విరామ సమయానికి ఇరువర్గాలు సమగోల్ చేసారు.

సరిహద్దు రక్షణ దళానికి చెందిన లెఫ్టినెంట్ జోగేందర్ సింగ్ రెండు గోలులు చేసారు గూర్ఖా జట్టులోని లెఫ్టినెంట్ ప్రేమ్ పాహ ఒక గోలు చేసారు.

కడప జిల్లాలో స్వతంత్ర పార్టీ అభ్యర్థి ఉపసంహరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 23 (యు. ఎన్. ఐ)

కడప జిల్లా కోడూరు అసెంబ్లీ నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న స్వతంత్ర పార్టీ అభ్యర్థి ఎన్. వెంకట సుబ్బయ్య కాంగ్రెస్ అభ్యర్థికి అనుకూలంగా పోటీ నుండి విరమించుకుంటున్నట్లు నేడు ప్రకటన చేశారు తాను స్వతంత్ర పార్టీతో అన్ని సంబంధాలను తెగతెంపులు చేసుకున్నామని కాంగ్రెస్ అభ్యర్థి శ్రీరాములును ఇలవర్తున్నామని తెలిపారు.

కంటోన్మెంట్ ప్రాంతం అభివృద్ధికై కేంద్రం ఆర్థిక సహాయం

(ఆంధ్రభూమి వార్తనిధి)

సికింద్రాబాద్, ఫిబ్రవరి 23

కంటోన్మెంట్ ప్రాంతం అభివృద్ధికై ఏడాదికి ఎదిలక్షల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తామని వాగ్దానం చేసినట్లు కేంద్ర పట్టణాభివృద్ధి పరిశీలనసంఘం తెలిపింది.

ఈ పారిపాలనా సంవత్సరంనుండియే ఆర్థిక సహాయం ప్రారంభించాలని కంటోన్మెంట్లు సెనికి భూముల వ్యవహారాల శాఖ దక్షిణప్రాంతడిప్యూటీ డైరెక్టర్ కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి కి పంపించారని సికింద్రాబాద్ కంటోన్మెంట్‌బోర్డు సమావేశంలో వెల్లడించారు

కంటోన్మెంట్ ప్రజల వినియోగంలో ఉన్నట్టి రోడ్లకు కంటోన్మెంట్ పట్టణాలు వార్షిక ప్రకటించారు

కంటోన్మెంట్‌లోని బస్తీలలోనూ పాఠశాలలోనూ ఏటా ఎంత లక్షల రూపాయల ఆర్థిక సహాయం లేయాలని విజ్ఞప్తి చేసామనీ అప్పగించ ఇప్పటిదాకా కేంద్ర ఈ మొత్తం చెల్లించాలని విజ్ఞప్తి చేసాం ముఖ్యమంత్రి పి వి నరసింహారావుకు తాను లేఖ వ్రాసానని కంటోన్మెంట్‌బోర్డు అధ్యక్షుడు బిగేడియర్ బాలచందర్ చెప్పారు.

ఇండస్ట్రీస్ కాలోనీ ప్రాంతంలో కమ్యూనిటీహాలు నిర్మాణానికి చర్యలు గైకొంటున్నట్లు విగ్రేడ్యూటివ్ ఆఫీసర్ శ్రీ హెచ్. ఆర్. వల్లిక్ తెలియజేసారు. జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ బోయిరెడ్డి తోనూ జిల్లాకలెక్టర్‌తోనూ చర్చించి, వారి అమోదంతోనే ఈనిర్ణయం గైకొన్నట్లు అయన చెప్పారు

ఇండస్ట్రీస్ కాలోనీ సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రాంతంలో ఉన్నది.

కంటోన్మెంట్ ప్రాంతంలో గ్రంథాలయాలు, పాఠాలు నిర్మాణానికి చర్యలు గైకొంటున్నామనీ, జిల్లాగ్రంథాలయసంస్థ అధికారులతో తగినవిధంగా చర్చించానని శ్రీ వల్లిక్ చెప్పారు. గ్రంథాలయాలు నెలకొల్పడానికి తగినవసతులు ఏర్పడుచూడవలసిన నిర్ణయాలకు అయన విజ్ఞప్తి చేసారు

కంటోన్మెంట్ ప్రాంతంలో పేద దీపాలు ప్రమాదం ఉన్న బల్బులను తొలగించి త్వరలో ట్యూబులను అమరుస్తామని తీర్మిక 60 వేల రూపాయలు కేటాయించామనీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ వల్లిక్ తెలియజేసారు

శుక్రా మంత్రివర్గంలోని కొందరిపై అవినీతి ఆరోపణల దర్యాప్తు

ఇజ్జయిని ఫిబ్రవరి 23 (యు ఎన్ ఐ)

శ్యామ్‌చరణ్ శుక్లా మంత్రివర్గంలోని కొందరు సభ్యులపై చేసిన అవినీతి ఆరోపణలపై ప్రాథమిక దర్యాప్తు ప్రారంభమైనదని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి సత్యేంద్రనారాయణ్ నేడు తెలిపారు

ఈ ప్రాథమిక విచారణలో అవినీతి ఆరోపణలు యథార్థమైనవని తేలితే తుదిగా విచారణ జరుగుతుందని నేతి ఎత్తిన ప్రతినిధులకు తెలిపారు.

శ్రీ నేతి ప్రసంగానికి తమ మంత్రివర్గాన్ని విస్తరించలేదనీ తెలిపారు. నేతి మంత్రివర్గంలో అయనతమ కలుపుకొని ముగ్గురున్నారు.

ఈ ఎన్నికల అనంతరం ఏర్పడే విధాన సభ ప్రథమ సమావేశంలో మూసివ్యవహారాలకు సంబంధించిన బిలను పట్టణ ఆస్తులపై పరిమితులను విధించే బిలను ప్రతిపాదించనున్నట్టు నేతి తెలిపారు

మధ్యప్రదేశ్‌లోని ప్రధాన పట్టణాల సమస్యల పరిష్కారానికి తగు చర్యలను ముందుగా తీసుకొనవున్నట్టు అయన సూచించారు

పట్టణ వ్యవస్థలోకల అవినీతి నిర్మూలనకు ఎట్టి చర్యలు తీసుకొన బోతున్నారని అడుగగా ఇది అఖిల భారత సమస్య అని బదులు దీనిని నిర్మూలించడం కష్టసాధ్యమని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి అన్నారు

శ్రీమతి విజయరాజెసింధియా కాంగ్రెస్‌లో ఆత్మరక్షణకు మీరు పయత్నం చేస్తారా అని ఒక విలేకరి అడుగగా అమె కాంగ్రెస్ విధానాలను అమోదించే వరకూ కాంగ్రెస్‌లో చేరవచ్చని నేటి సమాధాన మిచ్చారు

పి. టి. ఐ. టెక్నీషియన్ కాలిన్స్ మరణం

హైదరాబాద్, ఫిబ్రవరి 23 (పి.టి.ఐ)

స్థానిక పి. టి. ఐ కార్యాలయంలో సీనియర్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్న శ్రీ జాన్ కాలిన్స్ నేటి సాయంత్రం ఉస్మానియా ఆస్పత్రిలో పరిణమించారు అయన వయస్సు 45 సంవత్సరాలు. కొంతకాలంగా అయన అస్వస్థులుగా ఉన్నారు.

జనవాక్యం

ఆదిలాబాద్ జిలా పారిశ్రామికీకరణ

ఆర్యా,

ఆదిలాబాద్ జిలా వెనుకబడిన ప్రాంతము ఆంధ్రప్రదేశ్‌ను పారిశ్రామికీకరణ చేయడానికి ప్రభుత్వం ఉద్దేశించి కొన్ని జిలాలను వెనుకబడిన ప్రాంతాలుగా నిర్ణయించారు వానిలో ఆదిలాబాద్ జిలా లేకపోవడం శోచనీయమైన విషయం

ఈ జిలాలో పంటలుకూడా బాగుగా పండవు ఇక్కడి ప్రజలు ఎక్కువ పేదవారు

కాబట్టి ప్రభుత్వమువారు వెనుకబడిన జిలా అయిన ఆదిలాబాద్‌జిలాను పారిశ్రామికంగా వృద్ధిలోకి తీసుకువరావడానికి యత్నించాలని కోరుతున్నాము

యస్. రాజనర్సయ్య
బి. వి. దర్మపాల్
జెట్టంపల్లి

* * *

కవులకు విజ్ఞప్తి

ఆర్యా,

అయనికి కవుల చరిత్రను "గోదశ్రీ గ్రంథమాల" ద్వారా ప్రచురించదలచితిమి కావున కవులు, రచయితలు తమ వివరములను జీవిత విశేషములను, ముద్రిత గ్రంథములను, అముద్రిత గ్రంథ వివరాలను, జన్మతిథి జన్మస్థలము, జననీ జనకులు విద్యార్హతలు, ఉద్యోగము కవితా గురువులు అభిమాన కవులు, అభిరుచులు వేద వాఙ్మయముపై అభిప్రాయము, నమ్మకములు ఏ యే వ్రతికలలో రచనలు ప్రచురించబడినవి ముద్రాశయములు, మున్నగు వివరములతోపాటు ఇర్వురైనా ఫోటోనుగూడ జతపరచి దిగువ పేర్కొనిన అడ్రసునకు పంపమనవి మామిండ్ల రామగోడు తెలుగు పండితుడు. పోస్టు:- రాయపూరు వయా:- దుర్గారెడ్డి కాలోనీ జిలా:- నిజామాబాదు.

మామిండ్ల రామగోడు
వ్యవస్థాపకుడు
గోదశ్రీ గ్రంథమాల
రాయపూరు.

శ్రీమన్నామ యజ్ఞం మే నెలకు వాయిదా

హైదరాబాద్, ఫిబ్రవరి 23

వివేకనగర్‌లో రేపటినుండి జరుగవలసిన శ్రీమన్నామ మహాయజ్ఞం వచ్చే మే నెల ప్రథమార్థానికి వాయిదా పడినదు శ్రీమన్నామ సంస్థాన ప్రతిష్ఠాపకులు స్వామి శ్రీ కృష్ణదాసాచార్యజీ మహారాజ్ తెలియజేసారు

ప్రభుత్వ యంత్రాంగం వినియోగం వారణదన

ఎన్నికలలో తాను ప్రభుత్వ యంత్రాంగాన్ని వినియోగించుకుంటున్నట్టు కొంత మంది చేసిన ఆరోపణలను పబ్లిక్ పెట్టి నియోజక వర్గం నుండి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి శ్రీమతి బి నరోజినీ పుల్లారెడ్డి ఖండించారు.

తనకు వ్యతిరేకంగా కొంత మంది కాంగ్రెస్ వారు ఇండిపెండెంటు అభ్యర్థికి పనిచేస్తున్నారని వారిపై పార్టీ చర్య గైకొనాలని ఆమె కోరారు.

తమ కార్యకర్తలను పెడిస్తున్నారంటూ ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ బి. గాలగురుబిలిగిం చేసిన ఆరోపణ పరికారదని నిజానికి అయన కార్యకర్తలే తమ కార్యకర్తలను కాబట్టి తమ జీవనం ధ్వంసం చేసారని శ్రీమతి పుల్లారెడ్డి ఆరోపించారు

బి. కిషన్‌కు జనసంఘ మద్దతు

బార్మిసార్ నుండి ఇండిపెండెంటు అభ్యర్థిగా పోటీ జేస్తున్న శ్రీ బి కిషన్‌ను గెలిపించవలసిందిగా జనసంఘ నాయకులు శ్రీయుతులు భగవన్‌లాల్ విజయవర్గీయ, బాదర్‌మల్ గుప్త, పట్టణజార్జన్ ప్రజలకు విజ్ఞప్తి చేసారు

నమనమాజ సాధనకై కాంగ్రెస్‌కు వోటువేయాలని వై.ఎస్ రావు విజ్ఞప్తి

నమనమాజ నిర్మాణానికి, ఐదుగువర్గాల అభివృద్ధికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, అమె పార్టీ కంకణం దరించినదని ఈ మహదవకాశాన్ని బలహీన వర్గాలవారు ఉపయోగించుకోవాలని ప్రజలు కాంగ్రెస్ నాయకుడు, విధానసభ్యుడు మాజీ సభ్యుడు శ్రీ వి ఎస్ రావు ప్రజలకు విజ్ఞప్తి చేసారు

శ్రీ పీసూరి అంజయ్య అధ్యక్షతన లోక్‌పూర్‌లో జరిగిన కాంగ్రెస్ పరిజన సేవా సంఘ సమావేశంలో మాట్లాడుతూ, సికింద్రాబాదు నుండి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఎల్. బాలాయజను గెలిపించవలసిందిగా అయన కోరారు

మాజీ కౌన్సిలర్ శ్రీ ఎం. బి కుమార్, శ్రీ వర్సింగరావు పాల్గొన్న ఈ సభలో ఎల్. బాలాయజకు మద్దతునీయాలని ఒక తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు.

రామాయంపేటలో అభ్యర్థి ఉపసంహరణ

రామాయంపేట నియోజక వర్గంలో కాంగ్రెస్‌కు అనుకూలంగా పోటీ నుండి విరమించుకుంటున్నట్టు ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ మల్లబాల శివయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

ఇకనుండి తాను కాంగ్రెస్ విజయానికై కృషి చేస్తానని

దక్షిణ ఎమెన్ పై జోర్డాన్ నుండి కిరాయిమూకల దాడి

అమ్మాన్, ఫిబ్రవరి 23 (ఎ.పి.ఐ)

జోర్డాన్ భూభాగం నుండి రెండు వేల మంది "కిరాయి సైనికులు" దక్షిణ యెమన్ (ఏడెన్) పై దాడి జరిపినట్లు ఇరాక్ అరాబిక్ న్యూస్ ఏజెన్సీ తెలుపుతున్నది.

ఏడెన్ రక్షణమండలి అధికార పక్షపు ఏజెన్సీ ఇదే సారాంశాన్ని ఇదివరకే నివేదించినది.

ఆదరు అధికారులలో సహా 68 మంది కిరాయి సైనికులు హతులైనారని ఆ పక్షపు పేర్కొన్నది.

నిన్న వేకువఝామున పార్లమెంటు 3 గంటలసేపు సమావేశం సాగినది. దాడి జరిపిన వారు ఉపయోగించిన ఆయుధాలు శక్తివంతాలు. అధికార పక్షాలు పట్టుబడినవి.

సైనికుని వితంతువుకు గృహదానం

బిహార్ ప్రభుత్వ ఔదార్యం

పాట్నా, ఫిబ్రవరి 23

ఇటీవలి యుద్ధంలో మరణించిన సైనికుని వితంతువుకు ఒక్కొక్కరికి తలసరి ఏభై వేల రూపాయలు విలువ జేసే నివాస గృహాలను దానం చేయాలని బిహార్ ప్రభుత్వం నిర్ణయించింది. బిహార్ అసెంబ్లీకి చెందిన కుటుంబాలకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది.

యుద్ధ రంగంలో అంగ వైకల్యం పొందిన వారికి కూడా ఈ పథకం క్రింద గృహాలు సమకూరుస్తామని రాష్ట్ర గవర్నర్ శ్రీ డి కె బరువా నేడు పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రకటించారు.

మధ్య మండలంలో సాయుధ దళాల ప్రధానాధికారి లెఫ్టినెంట్ జనరల్ పి ఎస్ భగత్ కూడా ఈ గోష్ఠికి హాజరైనారు.

బిహార్ రెజిమెంట్‌కు చెందిన వారిలో 11 మంది సైనికాధికారులతోసహా మొత్తం 182 మంది సైనికులు ఇటీవలి యుద్ధంలో మరణించినట్లు లెఫ్టినెంట్ జనరల్ పి ఎస్ భగత్ తెలియ జేశారు.

తూర్పు సరిహద్దు వద్ద సైనికులు అంగ వైకల్యం పొందారు వీరిలో సగం మంది పి మరి దేనికోలేనంతగా అంగ వైకల్యం పొందినవారని ఆయన చెప్పారు.

ఎడపల్లి పాఠశాల వార్షికోత్సవం

ఎడపల్లి, ఫిబ్రవరి 23

నిజామాబాద్ జిల్లా, బోధన్ తాలూకా ఎడపల్లిలోని జవహర్ నవోదయ విద్యాలయ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ సభ ఈ నెల 17వ తేదీన ఏర్పాటు చేసిన సభకు వేలాది సమీప గ్రామాలలోని గిరిజన కుటుంబాలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అధ్యక్షత వహించారు.

విద్యార్థులు నెలకొక్కసారి అభివృద్ధి కార్యక్రమాలను ముఖ్యఅతిథులుగా విచ్చేసిన జిల్లా ముఖ్య పోలీసు అధికారి శ్రీ మజ్నేర్ శ్రీ రావినూతల శ్రీధరరావు తమ ప్రసంగంలో సలహా ఇచ్చారు.

విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలనే కాక వివిధ అంశాలు గురించి చదువుతూ ఉండాలని అధ్యాపకులు శ్రీ ఎ సూర్యప్రకాశ్ కోరారు.

అంతకుముందు ప్రధానోపాధ్యాయుడు శ్రీ పి నారాయణ అతిథులను పరిచయం చేసి పాఠశాల నివేదిక సమర్పించారు.

"అనంత," "పరిశుద్ధం" "దేశం కోసం" అనే నాటికలను విద్యార్థులు ప్రదర్శించారు.

శ్రీ పి నారాయణ వందనసమర్పణ చేశారు.

దేశీయ వైద్యప్రముఖుడు పండిత శివశర్మ నగరానికి రాక

హైదరాబాద్, ఫిబ్రవరి 23 (ఎ.ఎన్.ఐ)

కేంద్ర ప్రభుత్వం నియమించిన దేశీయ వైద్యమండలి అధ్యక్షులు పండిత శివశర్మ ఇటీవల నగరానికి వచ్చినప్పుడు డాక్టర్ సత్యనారాయణస్వామి ముదిలగు ప్రముఖ దేశీయ వైద్యులు బేగంపేట విమానాశ్రయంలో ఆయనకు స్వాగతం పలికారు.

రాష్ట్రంలో దేశీయ వైద్యుల స్థితి గతులను గురించి రాష్ట్రీయులతో దేశీయ వైద్యులు నిర్వహిస్తున్న పాత్రను గురించి డాక్టర్ సత్యనారాయణస్వామి ఈ సందర్భంలో పండిత శివశర్మకు వివరించారు.

పండిత శివశర్మ లోగడ కొంతకాలం లోక్‌సభ సభ్యులుగా కూడా ఉన్నారు.

మృత వీరులకు ముజీబుర్ రహమాన్ శ్రద్ధాంజలి

ఢాకా, ఫిబ్రవరి 23 (ఇ.ఎన్.ఎ)

బంగ్లాదేశ్ మృత వీరుల సంస్మరణ దినమైన మొన్న ప్రభాత సమయాన షేక్ ముజీబుర్ రహమాన్ ఆయన మంత్రి మండలి సభ్యులు షహీద్ మినార్ వద్దకు వెళ్ళి పుష్పగుచ్ఛాలు ఉంచారు.

1952 బి.గాలీ ఉద్యమంలో అమరులు అర్పించిన వీరులకు శ్రద్ధాంజలి పలికారు.

ముజీబుర్ రహమాన్ నిజమైన బంగాలీగా బంగ్లాదేశ్ స్వాతంత్ర్య, సోషలిజం, ప్రజాస్వామ్యం, సెక్యులరిజం సూత్రాలు పాటిస్తూ నిర్మాణరగలమని ప్రకటించారు. ప్రజాపీడనలేని సమాజాన్ని నిర్మించుతామని ఆయన అన్నారు.

పాక్ నేషనల్ అసెంబ్లీ సమావేశపరచాలని వలీఖాన్ అభ్యర్థన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23 (యు.ఎన్.ఐ)

రాష్ట్ర విధాన సభలను మార్చి 28న సమావేశపరచేలోగా మార్షల్ లాను ఎత్తివేయాలని నేషనల్ అవామీ పార్టీ అధ్యక్షులు ఖాన్ అబ్దుల్ వలీఖాన్ కోరారు.

పెషావర్‌లో విలేకరులతో మాట్లాడిన ఖాన్ నేషనల్ అసెంబ్లీని కూడా సమావేశపరచి యుద్ధఖైదీలను, బంగ్లాదేశ్ విషయమై సమస్యలను చర్చించాలని ఆయన తెలిపారు.

ఇతర పార్టీలతో నేషనల్ అవామీ పార్టీ పొత్తు రద్దు

నేషనల్ అవామీ పార్టీ అమయుతుల్ [illegible] పార్టీతో పొత్తు రద్దు చేసుకోవడం పాకిస్తాన్ రేడియో ప్రకటించినది.

వస్తువుల ధరల పెరుగుదల

ఢిల్లీ, ఫిబ్రవరి 23 (ఎ.ఎన్.ఐ)

నిత్యావసరవస్తువులు మరియు ధరల పెరుగుదలపై లోక్‌సభ సభ్యులు శ్రీ [illegible] ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ దృష్టికి తీసుకువచ్చారు. ఇదివరకే ఎన్నికల సమయంలో ధరలు పెరగవని ప్రకటించారు. ఇప్పుడు ధరలు పెరగడం ప్రజలకు కష్టంగా పరిణమించింది. ధరల పెరుగుదలపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

ప్రధాని పలుకుబడితో కాంగ్రెస్ విజయోపక్రమం

(ఆంధ్రభూమి వార్తా విశేషం)

జరుగనున్న సార్వత్రిక ఎన్నికలలో అధికార కాంగ్రెస్ పార్టీకి కేవలం ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ పలుకుబడి తోడ్పడుతుంగా విజయం లభించింది.

శ్రీమతి గాంధీ అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన మొదటి ఎన్నికలు 1967 ఎన్నికలు. మొదటివి ఉపఎన్నికలు జరిగినవి కాక అంతకు ముందు ఎన్నికలు రెండోవి అన్నవి. అలాగే రాష్ట్రాలకు ఎన్నికల ముందోవి.

లోక్‌సభ ఎన్నికలలో ప్రధాని తమ పార్టీకి అత్యంతార్హమైన మెజారిటీ సాధించి పెట్టిన సంగతి ఇంకా ఎవరూ మరచిపోలేదు. 1967లో కూడా అదే మెజారిటీ సాధించి పెట్టినా, ఆ అధికారం అధికార పక్షానికి ఎన్నికలలో పోటీచేసిన పార్టీలన్నీ పోగొట్టుకున్నాయి. ఆ పార్టీలన్నీ ఇప్పుడు ఇందిరా కాంగ్రెస్ పక్షంలో చేరిపోయాయి. ఇప్పుడు ఆ పార్టీలు ఎన్నికలలో ఇందిరా కాంగ్రెస్ పక్షానికి వ్యతిరేకంగా పోటీ చేస్తున్నాయి. ఇందిరా కాంగ్రెస్ పక్షానికి ఎదురుగా ఇప్పుడు ఆ పార్టీలన్నీ ఒక్కటిగా ఏర్పడి పోటీ చేస్తున్నాయి. ఈ సందర్భంలో రాజకీయ పరిశీలకులకు చాలా నిరాశకలిగిస్తున్నది.

కేంద్ర సంఘం బాధ్యత

ఈ పరిస్థితికి బాధ్యత కొంత అయినా కేంద్ర ఎన్నికల సంఘం వహించకతప్పదు. అభ్యర్థుల ఎంపికలో సంఘం లోపాలు చేసినది. ఎన్నికల నిర్దేశించిన నూతన నియమాలను అభ్యర్థులు ఎంపిక సమయంలో పాటించలేదు.

పదవులలో పాతుకుపోయి కూర్చున్న వారిని పోటీలో చేరివేయడంలో గట్టిగా వ్యవహరించక కొంత అన్యాయం వ్యవహరించినట్లయింది. కొన్నిచోట్ల పాటించిన నియమాలను మరికొన్నిచోట్ల ఉల్లంఘించడం జరిగింది. పలు తరగతులకు చెందిన అభ్యర్థులు పోటీలో చేరి టికెట్లు దొరకాలని కోరే అభ్యర్థుల జాబితాలు పార్టీ కార్యాలయానికి గుప్పుమన్నాయి. ఇలా జరగడం వల్ల పార్టీ నాయకత్వానికి ఇబ్బందులు ఏర్పడినవ

బెంగాలీయేతర ముస్లింలకు ఆశ్రయమిచ్చే ప్రశ్న లేదు

కొన్ని పార్టీల సూచనపై ఢిల్లీ అధికార వర్గాల వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23 (యు.ఎన్.ఐ)

బంగ్లాదేశ్‌లోని బెంగాలీయేతర ముస్లిముల వల్ల భారతదేశానికి ఎట్టి బాధ్యత కలదని అధికారవర్గాలవారు స్పష్టంచేశారు.

ఇటువంటి ముస్లిములు సదుపలక్షణమంది ఉన్నారు. వారంతా 25 సంవత్సరాల క్రితం తమ ఇష్టంతో పాకిస్తానీయులైనారు.

బీహారీ ముస్లిములని వారిని పిలిచినా వారు కేవలం బీహార్‌వారు మాత్రమే కారు ఉత్తరప్రదేశ్, పూర్వపు పంజాబ్, సింధ్ రాష్ట్రాలవారు కూడా వున్నారు తమ్మారు వారిని పాకిస్తాన్‌లోని బెంగాలీలతో మమేకంకావడానికి ప్రేరేపించిన పరిస్థితులు అర్థరహితమైనవని అధికారవర్గాలవారు వ్యాఖ్యానించారు.

వారికి పునరావాసం కల్పించవలసిన బాధ్యత తప్పనిసరిగా బంగ్లాదేశ్‌దే కాదు. వారి తరలింపు జరిగినట్లయితే బంగ్లాదేశ్‌లో వారు ఇబ్బందులు ఉండవు. పాకిస్తాన్‌లోని బెంగాలీలకు పాకిస్తాన్ భద్రత కల్పించాలి.

పాకిస్తాన్‌లో బెంగాలీలకు జరిగే అవమానాల ప్రభావం వీరిపై తప్పక పడుతుంది

బంగ్లాదేశ్ విమోచన జరిగినప్పటినుండి భారత సైన్యాలు బంగాలీయేతర ముస్లిములకు రక్షణనిస్తూ వచ్చారు. మార్చి 25 తర్వాత భారత సైన్యాలు ఇవ్వనుహరించబడతాయి గనుక వారికి అరక్షణ లభించక పోవచ్చు. కాని ఈ బెంగాలీ బెంగాలీయేతర ముస్లిముల విషయం బంగ్లాదేశ్ పాకిస్తాన్ రాజకీయ పరిస్థితులపై ఆధారపడి వుంటుంది.

బంగ్లాదేశ్ ఏర్పడితే వారికి ఇబ్బందులు తప్పవు. వారి తరలింపు జరిగినట్లయితే "మతవాది" తరుగుబాటు జరుగుతున్నట్లు "విప్లవవాణి" రేడియో అంతర్జాతీయముందు ప్రకటించింది.

బెంగాల్ ఎన్నికల్లో 98 స్థానాలకు ముఖాముఖి పోటీ

కలకత్తా, ఫిబ్రవరి 23 (యు ఎన్ ఐ)

పశ్చిమబెంగాల్‌లో ఏకీభావం కలగకపోవటం వలన రాజకీయపార్టీలు సంఘటితం అయిన కారణాన రాబోయే విధానసభ ఎన్నికలలో 10 న పశ్చిమబెంగాల్ సమయంలో సూటిలేనంత తక్కువమంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు

ఈసారి ఎన్నికలలో కాంగ్రెస్ నాయకత్వంలోని డెమొక్రటిక్ ఫ్రంట్ అభ్యర్థులకు మార్క్సిస్టు నాయకత్వంలోని బామపక్షాల ఫ్రంట్ అభ్యర్థులకూ 98 స్థానాలలో ముఖాముఖి పోటీ జరుగనున్నది.

గత సంవత్సరం జరిగిన ఎన్నికలలో 4 స్థానాలలో మాత్రమే ముఖాముఖి పోటీ జరిగింది

ముక్కోణపు పోటీలు గత సంవత్సరం 66 స్థానాలలో ఉండగా ఈసారి 108 స్థానాలలో ఏర్పడ్డాయి

నలుగురు, అంతకంటే ఎక్కువ అభ్యర్థులు పోటీచేసే స్థానాలసంఖ్య చాలావరకు తగ్గిపోయింది ఈసారి 51 స్థానాలలో నలుగురు కాపున పోటీలో పాల్గొంటున్నారు 5 గురు పోటీచేసిన స్థానాలు గత సంవత్సరంలో 87 ఉండగా ఈసారి 15 స్థానాలలో ఈ పోటీ జరుగుతున్నది

హౌరాజిల్లాలోని పాంచాల నియోజకవర్గంలో మాత్రమే 7 పార్టీల అభ్యర్థులు పోటీ చేస్తున్నారు వారిలో ఒకరుఇటీవల కాంగ్రెస్ ఎన్నికైన అలాపీలీగ్ అభ్యర్థి

అదేజిల్లాలో ఒకచోట ఇలాగే నిర్వహించిన ఎన్నికలలో 6 గురు అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

బ్రెజావిల్ కాంగోలో సైనిక తిరుగుబాటు యత్నం వైఫల్యం

బ్రెజావిల్, ఫిబ్రవరి 23 (ఎ ఎఫ్ పి)

శనివారం తెల్లవారు జామున జరిగిన ఒక సైన్యాధికారి లేవదీసిన సైనికతిరుగుబాటు యత్నాన్ని ప్రధాన సేనాని నిర్మూలించినట్టు కాంగో అధ్యక్షుడుమరియన్ ఎన్ గౌబామి నిన్న రేడియోప్రసంగంలో పేర్కొన్నారు

శనివారం తెల్లవారుజామున లేవదీసిన అంగీ డయాబా (వదాతిదళాల ప్రధాన సేనాధిపతి తిరుగుబాటు అణచివేత పేరిట ప్రధాన సేనాని "మతవాది" తిరుగుబాటు జరుగుతున్నట్టు "విప్లవవాణి" రేడియో అంతర్జాతీయముందు ప్రకటించింది.

వైస్ అడ్మిరల్ కోహి దేవీకాలం మరో ఏడాది పొడిగింపు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 23 (పి.టి.ఐ)

భారత నౌకాదళం పశ్చిమ మండల ప్రధానాధికారి వైస్ అడ్మిరల్ ఎస్. ఎన్. కోహ్లి పదవీ కాలాన్ని మరో ఏడాదిపాటు పొడిగించారు ఈనెల 14వ తేదీ నాటికి అయనకు ఈ పదవిలో మూడేళ్ళు పూర్తి యైనది.

వైస్ అడ్మిరల్‌గా మూడేళ్ళ పదవీకాలం పూర్తి చేసిన వ్యక్తికి సాధారణ నౌకా నిబంధనల ప్రకారం ఒకసంవత్సరం మాత్రమే పొడిగించడానికి అవకాశం కలదు.

తూర్పు మండల ప్రధానాధికారియైన వైస్ అడ్మిరల్ ఎస్. కృష్ణన్ మూడుసంవత్సరాల పదవీకాలం 1973 మార్చి 15 తేదీన పూర్తవుతుంది

భారత నౌకాదళ ప్రధానాధికారి అడ్మిరల్‌నందా మూడేళ్ళ పదవీకాలం కూడా 1973 మార్చి 15 తేదీన పూర్తవుతుంది. అయితే ఆయన పదవీకాలాన్ని పొడిగించడానికి అవకాశంలేదు.

ఆంధ్రలో జనసంఘం బలం పెరుగుతుందని లక్ష్మీనారాయణ ప్రకటన

పూనా, ఫిబ్రవరి 23 (పి టి ఐ)

